# నిషిద్ధ సంబంధాలు

**220వ అంశం** నిషిద్ధ సంబంధాలు రెండు రకాలు:

1) శాశ్వితంగా నిషిద్ధమైనవి.

2) తాత్కాలికంగా నిషిద్ధమైనవి.

## 1. శాశ్వితంగా నిషిద్ధమైన సంబంధాలు

**221వ అంశం** వివాహానికి శాశ్వితంగా సంబంధాలు నిషిద్ధమవటానికి కారణాలు మూడు:

1) నసబ్ వంశపారంపర్యం (రక్త సంబంధాలు) మూలంగా.

2) ముసాహరత్ (అత్తవారితో ఏర్పడిన సంబంధం మూలంగా)

3) రజాఅత్ (పాలు త్రాగించిన) కారణంగా.

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అబ్బాస్ (రజి) తెలిపారు: వంశపారంపర్యం వల్ల ఏడు సంబంధాలు హరామ్ (నిషిద్ధం) అవుతాయి. అత్తవారి మూలంగా కూడా ఏడు సంబంధాలు హరామ్ (నిషిద్ధం) అవుతాయి. ఆ తరువాత ఆయన "హుర్రిమత్ అలైకుమ్ ఉమ్మహాతుకుం" అనే ఆయతును చివరి వరకూ పఠించారు. ఈ హదీసును బుఖారీ పొందుపరిచారు.[1]

**223వ అంశం** 1)తల్లి (నాయనమ్మ, అమ్మమ్మ సహా), 2)కూతురు (మనవ రాళ్ళతో సహా), 3)తోబుట్టువు (స్వంత సోదరి అయినా, సవతి సోదరి అయినా సరే), 4)మేనత్త (స్వంత మేనత్త అయినా, సవతి మేనత్తఅయినాసరే), 5)పిన్ని (స్వంత పిన్ని అయినా, సవతి పిన్ని అయినాసరే), 6)అన్నదమ్ముల కుమార్తె (స్వంత సోదరులైనా, సవతి సోదరులైనాసరే), 7)అక్క కూతురు (స్వంత అక్క అయినా, సవతి అక్క అయినాసరే)-వీరందరితో వివాహం నిషేధించబడింది.

**224వ అంశం** తండ్రీ, తాతయ్యా, మాతా మహులు వివాహమాడిన స్త్రీలు, అత్త, నాయనమ్మ, అమ్మమ్మ, సమాగమం జరిపిన భార్య యొక్క మొదటి భర్త ద్వారా పుట్టిన కూతుళ్ళు, అతని స్వంత కొడుకులు, మనవళ్ళ భార్యలతో వివాహ సంబంధం నిషిద్ధం.

---

1. కితాబున్నికాహ్ - బాబు మా యహిల్లు మినన్నిసాయి

teluguislam.net

**225వ అంశం** పాలిచ్చిన స్త్రీ, ఆమె కూతురు (ఆమెకు పుట్టిన కుమార్తెలు కూడా) వివాహానికి అనర్హులే.

﴿ حُرِّمَتْ عَلَيْكُمْ أُمَّهٰتُكُمْ وَ بَنٰتُكُمْ وَ أَخَوٰتُكُمْ وَ عَمّٰتُكُمْ وَ خٰلٰتُكُمْ وَ بَنٰتُ الْأَخِ وَ بَنٰتُ الْأُخْتِ وَ أُمَّهٰتُكُمُ الّٰتِىٓ أَرْضَعْنَكُمْ وَ أَخَوٰتُكُمْ مِّنَ الرَّضَاعَةِ وَ أُمَّهٰتُ نِسَآئِكُمْ وَ رَبَآئِبُكُمُ الّٰتِىْ فِىْ حُجُوْرِكُمْ مِّنْ نِّسَآئِكُمُ الّٰتِىْ دَخَلْتُمْ بِهِنَّ ز فَإِنْ لَّمْ تَكُوْنُوْا دَخَلْتُمْ بِهِنَّ فَلَا جُنَاحَ عَلَيْكُمْ وَ حَلَآئِلُ أَبْنَآئِكُمُ الَّذِيْنَ مِنْ أَصْلَابِكُمْ لا وَ أَنْ تَجْمَعُوْا بَيْنَ الْأُخْتَيْنِ إِلَّا مَا قَدْ سَلَفَ ط إِنَّ اللّٰهَ كَانَ غَفُوْرًا رَّحِيْمًا ۝ ﴾ (٢٣:٤)

"మీ కొరకు నిషేధించబడినవారు - మీ తల్లులు, మీ కుమార్తెలు, మీ అక్కాచెల్లెళు,మీ మేనత్తలు, మీ తల్లి సోదరీమణులు (పిన్నమ్మలు, పెద్దమ్మలు), మీ అన్నదమ్ముల కుమార్తెలు, అక్కాచెల్లెళ్ల కూతుళ్ళు (మేనకోడళ్ళు), మీకు పాలిచ్చిన తల్లులు, పాల వరుస ద్వారా మీకు అక్కాచెల్లెళ్ళు అయినవారు, మీ భార్యల తల్లులు (అత్తలు), మీరు దాంపత్య సుఖాన్ని అనుభవించిన మీ భార్యల (వారి మాజీ భర్తల ద్వారా పుట్టిన, మీ సంరక్షణలో ఉన్న) కూతుళ్ళు- ఒకవేళ మీరు వారితో సమాగమం జరపకుండా ఉంటే (కేవలం పెళ్ళి చేసుకుని వారికి విడాకులు యిచ్చేసివున్న పక్షంలో వారి కూతుళ్ళను వివాహమాడటం) మీ కొరకు పాపం కాదు. అలాగే మీ వెన్ను నుండి (స్ఖలించబడిన వీర్య కణంతో) పుట్టిన మీ కొడుకుల భార్యలు(కోడళ్ళు) మీ కోసం నిషేధించబడ్డారు. (ఏకకాలంలో) ఇద్దరు అక్కాచెల్లెళ్ళను కలిపి భార్యలుగా చేసుకోవటం కూడా మీ కొరకు నిషిద్ధమే. లోగడ జరిగిందేదో జరిగిపోయింది. నిస్సందేహంగా అల్లాహ్ క్షమాశీలి, కృపాకరుడు కూడాను."
(అన్ నిసా-23)

**226వ అంశం** పుట్టుకతో కొన్ని సంబంధాలు నిషిద్ధమైనట్లే పాలు త్రాగించటం వల్ల కూడా సంబంధాలు నిషిద్ధం అవుతాయి.

హజ్రత్ ఆయిషా (ర.అన్హా) కథనం ప్రకారం దైవప్రవక్త (స) ఇలా చెప్పారు : "ఏ సంబంధం పుట్టుక వల్ల హరామ్ (నిషిద్ధం) అవుతుందో అదే పాలు త్రాగించటం వల్ల కూడా హరామ్ అవుతుంది." - ఈ హదీసును ముస్లిం పొందుపరిచారు.[1]

1. ముఖ్తసర్ సహీహ్ ముస్లిం, లిల్ అల్బానీ -హ.నెం.874

వివరణ : ఈ హదీసు వెలుగులో క్రింద పేర్కొనబడిన సంబంధాలన్నీ హరామ్ (నిషిద్ధం) అవుతాయి.

1) పాలిచ్చిన తల్లి 2) పాల వరుస కూతురు 3) పాల వరుస సోదరి 4) పాల వరుస మేనత్త 5) పాల వరుస పిన్నమ్మ 6) పాల వరుస భ్రాతృజురాలు 7) పాల వరుస మేనకోడలు.

**227వ అంశం కనీసం ఐదుసార్లు చనుబాలు త్రాగటం వల్ల పాల వరుస సంబంధంగా ఖరారు అవుతుంది. అంతకంటె తక్కువైతే అది పాల వరుస సంబంధంగా ఖరారవదు.**

హజ్రత్ ఆయిషా (ర.అన్హా) కథనం : దివ్యఖుర్ఆన్‌లో (పాల వరుస సంబంధం ఏర్పడటానికి) కనీసం 10సార్లు చనుబాలు త్రాగివుండాలన్న ఆజ్ఞ అవతరించింది. తరువాత (ఈ ఆజ్ఞ రద్దయి) ఐదుసార్లు చనుబాలు చప్పరించినా సరే పాలవరుస సంబంధం ఖరారైపోతుందనే ఆదేశం వచ్చింది (ఈ ఆయతు పారాయణం రద్దుచేయబడినప్పటికీ ఆదేశం మాత్రం యధావిధిగా అమలులో వుంది).” ఈ హదీసును ముస్లిం14 . ో పొందుపరిచారు.[1]

మహనీయ ముహమ్మద్(స) చెప్పారని హజ్రత్ ఆయిషా (ర.అన్హా) తెలియజేశారు: “ఒకటి లేక రెండు సార్లు చనుబాలు త్రాగినంత మాత్రాన సంబంధం నిషిద్ధం (హరామ్)గా రూఢీ అవదు.” - దీనిని తిర్మిజీ1150, ఇబ్నుమాజా1941, ముస్లిం1450లో క్రోడీకరించారు.[2]

**228వ అంశం రెండేళ్ళ ప్రాయం వరకు పాలు త్రాగితేనే పాల వరుస మూలంగా సంబంధం హరామ్ అవుతుంది. ఆ తరువాతైతే అవదు.**

దైవప్రవక్త (స) ప్రవచించారని హజ్రత్ ఉమ్మె సలమా (ర.అన్హా) తెలిపారు: “పిల్లవాడు జీర్ణకోశం నిండే విధంగా పాలు త్రాగనంతవరకూ పాల వరుస సంబంధం (రిజాఅత్) రూఢీ అవదు. అలాగే పిల్లవాడు పాలు విడిపించకముందే పాలు త్రాగనంత వరకూ పాలవరుస సంబంధం ఏర్పడదు.” - దీనిని తిర్మిజీ1152, ఇబ్నుమాజాలు1946లో పొందుపరిచారు.[3]

వివరణ: పాలుత్రాగటం వల్ల పాలు త్రాగిన వ్యక్తి ఒక్కనికే ఆ నికాహ్ హరామ్ అవుతుంది. పాలు త్రాగినవాని సోదరుడు ఆ స్త్రీని లేక ఆమె కూతురిని నికాహ్ చేసుకోగలడు. అలాగే పాలుత్రాగిన వాని సోదరి పాలు త్రాగించిన స్త్రీ యొక్క భర్తను లేదా అతని తండ్రిని లేదా అతని కొడుకును పెళ్ళి చేసుకోగలదు.

---

1. కితాబుర్రిజాఅ - హ.నెం.1452
2. సహీహ్ సుననె తిర్మిజీ, లిల్ అల్బానీ - మొదటి భాగం-హ.నెం.919
3. సహీహ్ సుననె తిర్మిజీ, లిల్ అల్బానీ-మొదటిభాగం, హ.నెం.921

teluguislam.net



# 2 తాత్కాలికంగా నిషిద్ధమయ్యే సంబంధాలు

**229వ అంశం** భార్య తోబుట్టువును (స్వంత చెల్లినిగానీ, సవతి చెల్లినిగానీ) నికాహ్ చేసుకోవటం హరామ్.

హజ్రత్ జహ్హాక్ బిన్ ఫైరూజ్ దైలమీ (రహ్మలై) తన తండ్రి నుండి సంగ్రహించిన విషయాన్ని ఇలా తెలిపారు - ఈయన తండ్రి దైవప్రవక్త (స) సన్నిధికి వచ్చి "ఓ దైవప్రవక్తా (స)! నేను ఇస్లాం స్వీకరించాను. అక్కాచెల్లెళ్ళిద్దరూ నా దాంపత్య బంధంలో ఉన్నారు. ఇప్పుడు ఏం చేయను?" అని విన్నవించుకున్నారు. దానికి ఆయన(స) "ఇద్దరిలో నీకు ఇష్టం ఉన్న ఆమెను ఉంచుకో. రెండో ఆమెకు విడాకులిచ్చేయ్" అని సూచించారు.

(అబూదావూద్-2243 హసన్, ఇబ్నుమాజా-1951 హసన్).[1]

వివరణ : భార్య చనిపోవటమో లేక ఆమెకు విడాకులివ్వటమో జరిగితే, అప్పుడామె తోబుట్టువును నికాహ్ చేసుకోవచ్చు.

**230వ అంశం** భార్యతోపాటు ఆమె మేనత్త లేదా ఆమె పిన్నిని ఏకకాలంలో నికాహ్ చేసుకోవటం హరామ్.

హజ్రత్ జాబిర్ (రజి) కథనం : ఏకకాలంలో భార్యతోపాటు ఆమె మేనత్తనుగానీ, ఆమె పిన్నినిగానీ వివాహబంధంలో ఉంచటాన్ని దైవప్రవక్త (స) వారించారు- ఈ హదీసును బుఖారీ పొందుపరిచారు.[2]

వివరణ: భార్య మరణించిన పిదపగానీ, విడాకులు ఇచ్చిన మీదటగానీ ఆమె పిన్నినో, మేనత్తనో వివాహమాడటం ధర్మసమ్మతమే.

**231వ అంశం** వేరొకరి వివాహ బంధంలో ఉన్న స్త్రీని నికాహ్ చేసుకోవటం నిషిద్ధం.

వివరణ: 1) 41వ అంశం క్రింద ఉన్న ఆయతును చూడ ండి.

2) వివాహిత స్త్రీ విడాకులు పొందిన మీదట, ఇద్దత్ ముగియగానే ఆమెను నికాహ్ చేసుకోవటం ధర్మమే.

**232వ అంశం** ఇద్దత్ (గడువు) కాలంలో విడాకులు పొందిన మహిళనుగానీ, వితంతువునుగానీ వివాహమాడటం ధర్మసమ్మతం కాదు.

వివరణ : 1) 35వ అంశం క్రింద ఉన్న సూక్తిని చదవండి.

---

1. సహీహ్ సునన్ ఇబ్నుమాజా లిల్ అల్బానీ - మొదటి భాగం, హ.నెం.1587
2. కితాబున్నికాహ్ - బాబు లాతన్ కిహుల్ మర్అతు అలా అమతిహా

2) ఇద్దత్ (గడువు) ముగిసిన తరువాత విడాకులు పొందిన స్త్రీని గానీ, వితంతువునుగానీ వివాహమాడటం సమ్మతమే.

**233వ అంశం మూడు విడాకులు వేర్వేరు విడతలలో ఇచ్చిన మీదట ఆ మహిళను మళ్లీ నికాహ్ చేసుకోవటం హరామ్ (నిషిద్ధం).**

వివరణ: 1) విడాకులు పొందిన ఆ మహిళ వేరొక పురుషుణ్ణి పెళ్ళి చేసుకోవాలి. ఆ భర్త ఆమెతో సమాగమం జరిపిన తరువాత తనంతట తానుగా ఆమెకు విడాకులు ఇచ్చినట్లయితే, అట్టి పరిస్థితిలో ఆ స్త్రీ ఇద్దత్ కాలం ముగించి, తన మొదటి భర్తను వివాహం చేసుకోగలదు.

2) 66వ నిబంధన క్రింద వున్న ఖుర్ఆన్ సూక్తిని ఒకసారి చదువుకోగలరు.

**234వ అంశం శీలవతి అయిన స్త్రీ వ్యభిచారి అయిన పురుషుని కొరకు హరామ్. అలాగే శీలవంతుడైన పురుషుని కొరకు వ్యభిచారిణి అయిన స్త్రీ హరామ్.**

వివరణ: 1) 23వ అంశం క్రింద వున్న ఖుర్ఆన్ సూక్తిని చదవండి.

2) వ్యభిచారిణి అయిన స్త్రీగానీ, వ్యభిచారి అయిన పురుషుడుగానీ పశ్చాత్తాపం ప్రకటించి, దిద్దుబాటు చేసుకుంటే అప్పుడు వారితో నికాహ్ సమ్మతమే.

3) వ్యభిచారిణి అయిన స్త్రీ పశ్చాత్తాపం చెందిన తరువాత - వివాహానికి ముందు ఆమె గర్భవతి కాదని స్పష్టంగా నిర్ధారణ కావాలి. (అంటే ఆమె బహిష్టు అయిన మీదట పరిశుద్ధత పొందాలి).

**235వ అంశం విశ్వాసులైన స్త్రీ పురుషులు ముష్రిక్కు స్త్రీ పురుషులను వివాహమాడటం హరామ్.**

వివరణ : 1) 36వ అంశాన్ని, 38వ అంశం క్రింద ఉన్న ఖుర్ఆన్ సూక్తిని పరిశీలించండి.

2) ముష్రిక్కు స్త్రీ లేదా పురుషుడు పశ్చాత్తాపం (తౌబా) చెందితే పరస్పరం వారి వివాహం జరిపించవచ్చు.

**236వ అంశం దత్త పుత్రుడితో తాత్కాలికంగా గానీ, శాశ్వితంగా గానీ నికాహ్ నిషిద్ధం (హరామ్) అయినట్లు రూఢీ కాలేదు.**

వివరణ: 44వ అంశం క్రింద యివ్వబడిన సూక్తిని చూడండి.